క్లుప్తంగా

బొడ్రాయికి జలాభిషేకం



బొడ్రాయికి జలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి దంపతులు

వలిగొండ : మండల కేంద్రంలో శనివారం బొడ్రాయికి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు ఉదయం గణపతి పూజ, హోమం, పోతరాజు పూజలు నిర్వహించి పంచామృతాభిషేకం, జలాభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రామంలోని మహిళలు బిందెలతో జలాలను తెచ్చి బొడ్రాయికి అభిషేకం చేశారు. కార్యక్రమంలో స్థానిక మార్కెట్ చైర్మన్ భీమానాయక్, శ్రీమత్స్యగిరి ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, పాశం సత్తిరెడ్డి, కుంభం వెంకటపాపిరెడ్డి, కేశిరెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, పబ్బు ఉపేందర్ బోస్, బత్తిని సహదేవ్, కొండూరు భాస్కర్, కంకల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

గుండాల : మండలంలోని బండకొత్తపల్లి గ్రామానికి చెందిన కన్నా భిక్షం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు గద్వాల ఉపేందర్ శనివారం రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట యూత్ నాయకులు మణికుమార్, సాయి, హరీష్, యాకన్న, రాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

విత్తనాల పంపిణీ

భువనగిరి: ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తున్న విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి పీఏసీఎస్ అధ్యక్షుడు నోముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం భువనగిరి పీఏసీఎస్‌లో రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ మహేందర్ నాయక్, డైరెక్టర్లు మల్లేష్, సురేందర్‌రెడ్డి, శ్రీశైలం, సురేష్, ఏదునూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ఇంటింటి ప్రచారం

భువనగిరి: మండలంలోని నందనం గ్రామంలో శనివారం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక భువనగిరి, చేర్యాల, తొర్రూరు, హుజూరాబాద్, మహబూబాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో యోగశ్వర స్వామి రచించిన శతాధిక గ్రంథంపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు దేవేంద్ర, శంకర్, రాము, లింగస్వామి, భాస్కర్, బుచ్చిబాబు, రామకృష్ణ, అశోక్, నితిన్ కవిత, లలిత, మంజుల, మాధవి, లావణ్య, శ్రీరామ్, సాయిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు డిపో ఏర్పాటుకు ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలి

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లో ఆర్టీసీ బస్సు డిపో ఏర్పాటుకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవ తీసుకోవాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఇక్కడి నుంచి నిత్యం వేలాది మంది ప్రయాణికులు వివిధ జిల్లాలు, రాష్ట్రాలకు ప్రయాణాలు సాగిస్తారని పేర్కొన్నారు.

బలహీన వర్గాల సంక్షేమానికి కృషి

ఆత్మకూరు(ఎం): బలహీన వర్గాల సంక్షేమానికి ప్రధాని నరేంద్రమోదీ కృషి చేస్తున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో వర్క్ షాప్ నిర్వహించారు. సీనియర్ నాయకులు బొట్టు అబ్బయ్య, బొబ్బల ఇంద్రారెడ్డి, నాయకులు మేడి సాగర్, రాగటి మత్స్యగిరి, లోడి వెంకటయ్య, కొత్త భాస్కర్‌రెడ్డి, మజ్జిగ నరేష్, బొజ్జ పవన్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

మోత్కూరు : మోత్కూరులోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో మూడవ రోజు శనివారం విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు కొనసాగుతున్నాయి. ధ్వజ స్తంభం, నవగ్రహాలు, వీరభద్రుడు, పార్వతి, కాల భైరవుడు, జంట నాగుల విగ్రహాలకు గ్రామస్తులు శ్రద్ధా భక్తులతో జలాభిషేకం చేశారు. రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి-పద్మ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : యాదగిరిగుట్టలో ఈ నెల 9, 10, 11 తేదీల్లో నిర్వహించనున్న జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బత్తుపల్లి అనురాధ కోరారు. భువనగిరి పట్టణంలోని వివిధ వార్డుల్లో పట్టణ కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులను శిక్షణ తరగతులకు ఆహ్వానించారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ కార్యవర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య, వనం రాజు, నాగమణి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బక్రీద్ వేడుకలు



రామన్నపేట: బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



అడ్డగూడూరు : ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు



భువనగిరిటౌన్ : బక్రీద్ సందర్భంగా భువనగిరిలోని హైదరాబాద్ చౌరస్తాలో ఉన్న ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



భువనగిరిలో ఈద్గా వద్ద పోలీసుల బందోబస్తు



రామన్నపేట: బక్రీద్ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్‌ఐ మల్లయ్య



రాజాపేట : ఈద్గా వద్ద..



గుండాల : ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



తుర్కపల్లి: మసీదులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



చౌటుప్పల్‌లో..



ఆలేరు: ఆలేరు పట్టణంలో సామూహిక ప్రార్థనలు



బొమ్మలరామారం : మర్యాల ఈద్గా వద్ద ముస్లింల ప్రార్థనలు



భూదాన్‌పోచంపల్లి: ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు



మోటకొండూర్: మండల కేంద్రంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

పోరాటాలకు సన్నద్ధం కావాలి

మోత్కూరు : ప్రజా సమస్యల పరిష్కారానికి, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకై ప్రజా పోరాటాలకు సన్నద్ధం కావాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపునిచ్చారు. శనివారం మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో నిర్వహించిన సీపీఎం గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎం మండల కమిటీ సభ్యులు కురుమేటి యాదయ్య, మెతుకు సాయిలు, దునుక సత్యనారాయణ, బిట్టు రామచంద్రం, చిరుమర్తి యాదయ్య, చల్ల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

పైళ్ల సత్తిరెడ్డికి నివాళి



సత్తిరెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీతారాములు

వలిగొండ : మండలంలోని పులిగిళ్లకు చెందిన గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డి తండ్రి పైళ్ల సత్తిరెడ్డి శుక్రవారం గుండెపోటుతో మృతిచెందారు. శనివారం మాజీ ఎమ్మెల్సీ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్‌లు సత్తిరెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు.

నేటి నుంచి వేంకటేశ్వరాలయ బ్రహ్మోత్సవాలు

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలోగల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహా స్వామి ఆలయ అనుబంధ దేవాలయం వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం నుంచి 13వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ నెల 11 న అలివేలుమంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణం జరిపించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, ఆలయ కార్యనిర్వహణ అధికారి మోహన బాబు శనివారం తెలిపారు. బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపిక

రాజాపేట: నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు రాజాపేట మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కాలె భావన ఎంపికైంది. ఈమేరకు శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్ తెలిపారు.

సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే

భూదాన్‌పోచంపల్లి: పేదలకు సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలోని సాయిబాలాజీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపాలిటీతో పాటు మండలానికి మంజూరైన 678 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో అర్హులందరికీ కొత్త రేషన్‌కార్డులను అందజేస్తామన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 30వేల మంది కొత్త పేర్లను యాడ్ చేసి రేషన్ ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రమణి, మున్సిపల్ కమిషనర్ అంజన్‌రెడ్డి, ఎంపీడీఓ భాస్కర్, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పాక మల్లేశ్, భారత లవకుమార్, జిల్లా నాయకులు తడక వెంకటేశం, సామ మధుసూదన్ రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, తడక రమేశ్, కొట్టం కరుణాకర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దానయ్య, లాలయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

విజయ డెయిరీ ప్రారంభం

వలిగొండ : మండల కేంద్రంలో విజయ డెయిరీని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ అమిత్ రెడ్డి తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విజయ డెయిరీ ఉత్పత్తులు పట్టణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావటం పట్ల గుత్తా అమిత్ రెడ్డిని అభినందించారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత

భువనగిరిటౌన్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామలింగం అన్నారు. 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం భువనగిరి మున్సిపాలిటీలోని 3, 7, 26 వార్డుల్లో చెత్తను వేరుచేయడం, చెత్తతో ఎరువు తయారీ విధానంపై అవగాహన కల్పించారు. నిరుపేద మహిళలను గుర్తించి సమభావన సంఘాలు ఏర్పాటు చేసేందుకు సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న మున్సిపాలిటీ సిబ్బంది

ఉపాధ్యాయుల బడిబాట

రామన్నపేట: మండలంలోని వెల్లంకి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శనివారం బక్రీద్ సెలవు దినం అయినప్పటికీ బడిబాట నిర్వహించారు. ప్రత్యేకంగా రూపొందించిన బ్రోచర్‌ను ఇంటింటికి పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లల నమోదు పెంచడమే లక్ష్యంగా బడిబాట నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు మోహన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమిరెడ్డి, భిక్షమయ్య, సువర్ణ, మాధవి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెళ్లలో ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో శనివారం బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కట్టా రమేష్ ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పించారు.

భువనగిరి బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ



భువనగిరి, భువనగిరిటౌన్ : భువనగిరి ఆర్టీసీ బస్టాండ్‌లో శనివారం రాత్రి ప్రయాణికుల రద్దీ నెలకొంది. పాఠశాలలకు వేసవి సెలవులు ముగుస్తుండడంతో యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి, భువనగిరి పట్టణంలోని స్వర్ణగిరికి వచ్చే భక్తులు సంఖ్య పెరిగింది. దర్శనం అనంతరం స్వగ్రామాలకు వెళ్లేందుకు భువనగిరి బస్టాండ్‌కు చేరుకోవడంతో రద్దీ ఏర్పడింది. సకాలంలో బస్సులు రాకపోవడంతో వచ్చిన బస్సులు అప్పటికే ప్రయాణికులతో కిక్కిరిసి ఉండటంతో రాత్రి పొద్దు పోయే వరకు బస్టాండ్ ప్రయాణికులతో కనిపించింది.

ప్రజల సమస్యలు పరిష్కరించాలి



సంస్థాన్ నారాయణపురంలో మాట్లాడుతున్న నాగం వర్షిత్‌రెడ్డి



చౌటుప్పల్ : మాట్లాడుతున్న బీజేపీ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం వేణుకుమార్

- బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం: మునుగోడు ప్రజల సమస్యలపై ఎమ్మెల్యే స్పందించి పరిష్కరించాలని బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. శనివారం సంస్థాన్ నారాయణపురంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సుర్వీరాజుగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేకు ఏమైనా ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలు గుర్తుకు వస్తారన్నారు. సాగునీరు లేక ఈ ప్రాంత రైతులు, రైతు కూలీలు హైదరాబాద్‌కు వలస వెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు దోనూరు వీరారెడ్డి, సోమ నరసింహ, బచ్చన బోయిన దేవేందర్, జక్కలి రాజు, దర్శనం వేణు, భాస్కర నరసింహ, వంగరి రఘు, సూరపల్లి శివాజీ, నందగిరి జగత్‌కుమార్ తదితరులున్నారు.

ప్రధాని మోదీతో భారత్‌కు ప్రత్యేక గుర్తింపు

చౌటుప్పల్ : ప్రధాని మోదీతో నాయకత్వంతో భారత్‌కు ప్రత్యేకమైన గుర్తింపు వచ్చిందని బీజేపీ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం వేణుకుమార్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లింగోజిగూడెం గ్రామంలో శనివారం బీజేపీ పట్టణ కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ గౌరవాన్ని పెంచేందుకు బీజేపీ పనిచేస్తుంటే, శత్రు దేశాలకు మద్దతుగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీ తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మున్సిపల్ కమిటీ అధ్యక్షురాలు కడారి కల్పనయాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, జిల్లా కార్యదర్శి ఆలె చిరంజీవి, మున్సిపల్ మాజీ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం మానుకోవాలి

వలిగొండ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డి బురదచల్లే ప్రయత్నం మానుకోవాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్ అన్నారు. శనివారం వలిగొండ మండలంలోని సంగెం వద్ద గల భీమలింగేశ్వర స్వామికి పూజలు నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో బొల్ల సుదర్శన్, కొప్పుల యాదిరెడ్డి, కందుల తానేష, నాగవెల్లి సుధాకర్ గౌడ్, లోడే లింగస్వామి గౌడ్, ఎలిమినేటి వెంకటేశం, మందుల నాగరాజు, ఎదురుగట్ల వెంకటేశం, మందడి రంజిత్ రెడ్డి, బుంగమట్ల మహేష్, కొత్త రామచంద్రం, పబ్బు రమేష్, చెరక దానయ్య, గంగపురం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రతి గడపకు మోదీ పథకాలు

రామన్నపేట: దేశంలోని ప్రతి గడపకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమలు చేస్తున్న పథకాలు చేరుతున్నాయని బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకన్న, మండలఅధ్యక్షుడు బండ మధుకర్‌రెడ్డి తెలిపారు. శనివారం రామన్నపేటలో ప్రధానమంత్రి మోదీ పదకొండు సంవత్సరాల పాలన, పథకాలపై ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌లో వారు మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వనం అంజయ్య, తాటిపాముల శివకృష్ణ, జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమా, కంభంపాటి శివరంజన్, బట్టి రమేష్, గన్నెబోయిన మధు, బాత్క నరేష్, మద్దెపురి ఐలయ్య, అశోక్‌గౌడ్, లింగస్వామి, రాములు, రమేష్, జెల్ల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

చౌటుప్పల్ రూరల్: కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లోని ప్రజలకు వివరించాలని బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు దూడల భిక్షం అన్నారు. శనివారం చౌటుప్పల్ మండలం ఎల్లగిరిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బీజేపీ కార్యశాల నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్, నాయకులు పిట్టల శ్రీనివాస్, చినుకని మల్లేశం, గడ్డం నర్సింహ, పబ్బతి శేఖర్, పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, పగిల్ల లింగారెడ్డి, నాటి మల్లేష్, రిక్కల సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారంగా మారిన జీపీల నిర్వహణ

- ఆర్థిక సమస్యలతో పంచాయతీ కార్యదర్శుల ఇబ్బందులు
- నిధులు లేక చేతి నుంచి డబ్బులు
- ట్రెజరీలో డ్రా కాని చెక్కులు



ఆత్మకూరు(ఎం): గ్రామాల నిర్వహణకు ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడంతో పంచాయతీ కార్యదర్శులకు జీపీ కార్యాలయాల నిర్వహణ భారంగా మారింది. ఒక పక్క చాలీచాలనీ వేతనాలు పంచాయతీ కార్యదర్శులను వేధిస్తుండగా మరో పక్క గ్రామాలను నిర్వహించడం తలకుమించిన భారంగా మారింది. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు, చెత్త సేకరణ ట్రాక్టర్ల నిర్వహణ, మంచినీటి సరఫరా, వీధి దీపాలు, కార్యాలయం నిర్వహణను గ్రామ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్నారు. ప్రస్తుతం సర్పంచ్‌లు లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శుల మీద పని భారం పడింది. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో కార్యదర్శులు విధి లేని పరిస్థితిలో చేతి నుంచి డబ్బులు పెట్టుకుంటున్నారు. ఆత్మకూరు మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉండగా.. 2011 జనభా లెక్కల ప్రకారం 29,479 మంది జనాభా ఉంది. మండలంలో 7850 కుటుంబాల వరకు ఉంటాయి. ప్రతిఏటా ఇంటి పన్నుల రూపంలో సుమారు రూ.44లక్షలు వసూలు అవుతుంటాయి. ఇంటి పన్ను డబ్బులను ట్రెజరీలో జమ చేస్తున్నప్పటికీ గ్రామ పంచాయతీ నిర్వహణ ఖర్చు కోసం చెక్కులను ట్రెజరీలో వేసుకుంటే చెక్కులు డ్రా కావడం లేదు. ఇటీవల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో చెత్త సేకరణ చేయడానికి డీజిల్ లేకపోవడతో ట్రాక్టర్ నిలిచిపోయింది. ఇప్పటికైన ప్రభుత్వం గ్రామ పంచాయతీల నిర్వహణకు నిధులు మంజూరు చేయాలని పంచాయతీ కార్యదర్శులు కోరుతున్నారు.

రూ.9 లక్షలు రావాల్సి ఉంది



ఆత్మకూరు(ఎం) గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పని చేశా. ప్రస్తుతం సింగారం గ్రామానికి బదిలీ అయ్యాను. పంచాయతీ కార్యదర్శిగా ఆత్మకూరు(ఎం)లో వివిధ అభివృద్ధి పనుల నిర్వహణకు రూ.9లక్షలు నా సొంతంగా పెట్టా. ఇప్పటివరకు ఒక్క రూపాయి రాలేదు.

– ఆనంద్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి, సింగారం

రెండు గ్రామాలకు పెట్టుబడి పెట్టా



సింగారం, మొరిపిరాల గ్రామాలకు పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించాను. ప్రస్తుతం ఆత్మకూరు(ఎం) పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నా. మొరిపిరాలలో రూ. లక్ష, సింగారంలో రూ. 2లక్షలు గ్రామాల నిర్వహణలో భాగంగా ఖర్చు చేశా. ఇంతవరకు ఒక్క రూపాయి ప్రభుత్వం నుంచి ఇవ్వకపోవడంతో చేతి నుంచి పెట్టుకోవాల్సి వచ్చింది.

– శేఖర్, పంచాయతీ కార్యదర్శి, ఆత్మకూరు(ఎం)

బడ్జెట్ లేకపోవడంతో ఇబ్బందులు



ప్రభుత్వం వద్ద బడ్జెట్ లేకపోవడంతో గ్రామాల నిర్వహణ పంచాయతీ కార్యదర్శులకు ఇబ్బందిగా మారింది. గ్రామాల నిర్వహణ కోసం ఇప్పటి వరకు పంచాయతీ కార్యదర్శులు ఖర్చు చేసిన డబ్బులు ప్రభుత్వం నుంచి బడ్జెట్ రాగానే అందజేస్తాం.

– రాములు నాయక్, ఎంపీడీఓ, ఆత్మకూరు(ఎం)